


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
ఆదివారం | 9 నవంబర్ 2025
పేజీలు 8



# ప్రసాద్ బాబుకు లైన్ క్లియర్ అయినట్లేనా..?



- జిల్లాలోని ముఖ్యనేతలు గట్టిగా పట్టుబడినట్లు సమాచారం

2లో..

- సుగవాసి కోసం నేను సైతం అంటున్న టిడిపి శ్రేణులు
- సుగవాసికి పూర్వ వైభవం తేవడానికి జిల్లాలోని నేతలు కసరత్తు
- 40 ఏళ్ల సేవకు ప్రతిఫలం లభించేనా?

**సుగవాసి బాబుకు జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే... పేదోడికి పట్టం కట్టినట్లే...**





## మళ్లీ మొదలైన అక్రమ నిర్మాణాలు..!

-చోద్యం చూస్తున్నా రెవెన్యూ అధికారులు....!







**సుండుపల్లి, మేజర్ న్యూస్:** గతంలో సుండుపల్లి మండల కేంద్ర పరిధిలోని బైరాగుట్ట సమీపంలో భైరవేశ్వర స్వామి మాన్యంలో దొంగ డి పట్టాలను పుట్టించి అక్రమంగా నిర్మాణం చేస్తున్న రెండు సంవత్సరాల క్రితం నిర్మాణం చేపడుతున్న సమయంలో ఎన్నో దినపత్రికల్లో వార్తలు ప్రచురించినాగాని లెక్కచేయకుండా కొన్ని రోజులు నిర్మాణాన్ని చేపట్టారు.కానీ సమస్య ఎక్కువైనా సమయంలో నిర్మాణాన్ని నిలుపుదలచేసి ఈ మధ్యకాలంలో సెలవు దినాలు వచ్చినప్పుడల్లా పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులు అసలు సుండుపల్లి గ్రామ నివాసితులే కాదు విరి గ్రామం మాచిరెడ్డిగారిపల్లి గ్రామపంచాయతీ నివాసి తులు వీరికి ఏవిధంగా డి.పట్టా ఇచ్చారో రెవెన్యూవారే చెప్పాలి. ఎందుకంటే దేవాలయ మాన్యం పైన కూడా డి.పట్టాలు ఇచ్చే అధికారం రెవెన్యూ అధికారులకు ఉందని ఆక్రమణ నిర్మాణదారులు తెలియజేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టి ప్రస్తుత ప్రభుత్వంలో

మిగతా 2లో

## చంద్రన్నే మాకు దిక్కు

- ❇ టీడీపీ టికెట్ ఆశ చూపి రూ.7కోట్లు వసూలు
- ❇ టికెట్ రాలేదు... డబ్బు తిరిగి ఇవ్వలేదు
- ❇ జై భీమ్ అధ్యక్షుడు జడ శ్రావణ్‌ను ఆశ్రయించిన బాధిత మహిళ
- ❇ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడి
- ❇ వేమన సతీష్ నుండి డబ్బులు ఇప్పించాలని సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి
- ❇ తమకేం జరిగినా సతీషన్నే బాధ్యుడని చెప్పిన మహిళ

**రాజంపేట,మేజర్ న్యూస్:**

కడుపుకేల మనసు కళవళ పడియెడ నరుడు,
కడుపుకేల తృప్తి కలుగుచుండు,
కడుపు రాతిలోని కప్పకు గలుగదా,
విశ్వదాభిరామ వినుర వేమ!

రాతిలో ఉండే కప్ప కడుపు కూడా నిండుతున్నప్పుడు మనిషుల కడుపుకింత కూడు ఎక్కడోక చోట దొరకదా... అడ్డమైన గడ్డీ తినడం ఎందుకు అని వేమన ఎప్పుడో గడ్డి పెట్టాడు. కానీ అలాంటి వాటిని చెప్పి గడ్డి పెట్టేవాళ్లు లేకపోవడంతో ఓ మోస్తరు హెూదా కలిగినవాళ్లు కూడా అడ్డమైన గడ్డీ తినేస్తున్నారు. అలాంటిదో పెద్ద సంఘటన అన్నమయ్య జిల్లాలో చోటుచేసుకుంది. అతి కొద్ది మందికే తెలిసిన ఈ విషయం బాధితురాలు మీడియాకు ఎక్కడంతో అందరికీ తెలిసిపోయింది. ఇప్పుడైనా పెద్దలు వేమన పద్యం చెప్పి గడ్డి పెడతారేమో చూద్దాం. వేమన సతీష్ అనే టీడీపీ నాయకుడు గత ఎన్నికల సమయంలో రైల్వేకోడూరు టీడీపీ టికెట్ ఇప్పిస్తానని చెప్పి తమ వద్ద రూ. 7కోట్లు తీసుకుని మోసం చేశాడని రైల్వేకోడూరుకు చెందిన ఎస్సీ మహిళ శనివారం మీడియాకు తెలిపింది. “జై భీమ్” పార్టీ వ్యవస్థాపకుడు, హైకోర్టు రిటైర్డ్ జడ్జి జడా శ్రావణకుమార్ తో కలిసి ఆమె మీడియాకు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.

మిగతా 2లో



## డిప్యూటీ సీఎంకి ఎయిర్ పోర్ట్‌లో స్వాగతం పలికిన ఎమ్మెల్యే

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** తిరుపతి చిత్తూరు జిల్లాలో పర్యటనలో భాగంగా అధికారిక పర్యటనకు శనివారం ఉదయం రేణిగుంట ఎయిర్ పోర్టుకు చేరుకున్న జనసేన అధినేత, అటవీ శాఖ మరియు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ .ఈ కార్యక్రమంలో పలు శాఖ అధికారులు, ఎమ్మెల్యేలు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి
### - ఎంఈఓ రామకృష్ణ సూచనలు



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని పెద్దమండ్యం ఎంఈఓ రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం ఆయన నత్తిఓబన్నగారి పల్లి పంచాయతీ,గౌనివారిపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు.ఇందులో భాగంగా రిజిస్టరును పరిశీలించి మధ్యాహ్నం భోజనంపై విద్యార్థులను ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం పథకం మెనూలో సూచించిన విధంగా విద్యార్థులకు ప్రతిరోజు నాణ్యమైన భోజనం వడ్డించాలన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతోపాటు క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించాలాన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రియా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మళ్లీ మొదలైన అక్రమ నిర్మాణాలు..!

**(మొదటి పేజీ తరువాయి)**సెలవదినాల్లో పూర్తిచేయాలని సంకల్పంతో భూ ఆక్రమణదారులు అక్రమ కట్టడాలకు పాల్పడుతున్నారు. అంతేకాకుండా దొంగ డి.పట్టా నందు రెండు సెంట్లు భూమి కేటాయిస్తే ఆక్రమణదారుడు మాత్రం నాలుగు నుండి ఐదు సెంట్ల మధ్య ఇల్లు నిర్మాణం దర్జాగా దౌర్జన్యంగా నిర్మాణం చేపడుతున్నాడు.

### ఎందుకు అక్రమ నిర్మాణాలను తొలగించలేకపోతున్నారో

మండల రెవెన్యూ అధికారులు అక్రమ నిర్వహణాలపై వస్తున్న కథనాలు ఆధారంగా ఆక్రమంగా నిర్మాణాలు చేస్తున్న గుణాధులను ఎందుకు తొలగించకుండా చోద్యం చూస్తున్నారు. రెవెన్యూ అధికారులకు ఏమైనా ముడుపులు మూడుతున్నాయేమోనని అనే ఆలోచనలో మండల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు జోక్యం చేసుకోకపోతే మండలంలో ఉన్న ప్రభుత్వ భూములు పూర్తిస్థాయిలో భూ బకాసురులకు సొంతమయ్యే అవకాశం ఉంది.




# ప్రసాద్ బాబుకు లైన్ క్లియర్ అయినట్లేనా...?

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంటు అధ్యక్ష పదవికి ఖాళీ ఏర్పడంతో ఆ పదవికి గట్టి పోటీ ఏర్పడింది. గత మూడు నెలల కిందట త్రిసభ్య కమిటీ జిల్లాకు వచ్చి రేసులో ఉన్న అభ్యర్థుల నుంచి బయోడేటాలను స్వీ కరించి టిడిపి అధిష్ఠానానికి అందజేసినట్లు తెలిసింది. ఈ రేసులో టిడిపి సీనియర్ నేతలైన రాయచోటికి చెందిన మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు తనయుడు ప్రసాద్ బాబు, కస్తూరి విశ్వనాధ నాయుడు, రాజంపేటకు చెందిన యువ నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి, మదనపల్లె మాజీ ఎమ్మెల్యే ఇంకా ఇతర నియోజకవర్గాలతో కలిపి మొత్తం 24 మంది బరిలో నిలిచారు. ఈ మధ్యకాలంలో ఎవరికి వారే టిడిపి జిల్లా అధ్యక్షుడు పదవి కోసం పైరవీలను ముమ్మరం చేశారు. మూడు నెలల తర్వాత టిడిపి అధిష్టానం టిడిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్లమెంటు స్థానాల అధ్యక్ష పదవులపై చర్చించినట్లు సమాచారం. ఈ క్రమంలో అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంటు అధ్యక్ష పదవికి సుగవాసి ప్రసాద్ బాబుకు లైన్ క్లియర్ అయినట్లు విశ్వసనీయ సమాచారం. అందులో భాగంగానే గత నెలలో అన్నమయ్య జిల్లాలో ఐవిఆర్ ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా ప్రసాద్ బాబుపై అభిప్రాయ సేకరణ కూడా చేశారు. అంతే కాకుండా ప్రసాద్ బాబు కు జిల్లా అధ్యక్ష పదవి వచ్చేందుకు జిల్లాలోని ముఖ్య నేతలు అధిష్టానంపై వత్తిడి తీసుకొని వచ్చినట్లు సమాచారం. సుగవాసి ప్రసాద్ బాబుకు జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే పేదోడికి పట్టం కట్టినట్లే అవుతుందని పలువురు అంటున్నారు. సుగవాసి కుటుంబానికి పూర్వ వైభవం తేవడానికి నాయకులు కసరత్తులు ముమ్మరం చేశారని చెప్పవచ్చును. బాబుకు పదవి ఇస్తే జిల్లాలోని బలిజ సామాజిక వర్గీయులకు న్యాయం చేసినట్టు అవుతుందని పలువురు మేధావులు అంటున్నారు. అంతే కాకుండా 2029 ఎన్నికల్లో పూర్వ వైభవం లాగా రాయచోటి టిడిపికి కంచుకోటలాగే ఉంటుందని పలువురు అంటున్నారు.

**ప్రసాద్ బాబు రాజకీయ డైరీని పరిశీలించిన హైకమాండ్...**

సుగవాసి ప్రసాద్ బాబు (చిన్న రాయుడు) రాజకీయ ప్రస్థాన డైరీని టిడిపి హైకమాండ్ పరిశీలించినట్లు విశ్వసనీయ సమాచారం. యంగ్ డైనమిక్ లీడర్ మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యే దివంగత సుగవాసి పాలకొండ్రాయుడు తనయుడు సుగవాసి ప్రసాద్ బాబు. గత 40 సంవత్సరాలుగా సుగవాసి కుటుంబ సభ్యులు తెలుగు దేశం పార్టీని నమ్ముకుని సేవ చేస్తున్నారు. ప్రసాద్ బాబు మొదటి నుంచి తండ్రితో పాటు రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ పట్టణంలో కానీ, జిల్లాలో కానీ, తనకంటూ ఓ క్యాడర్ ను తయారు చేసుకొని టిడిపి అభివృద్ధికి కృషి చేస్తున్నారు. 2014 జరిగిన ఎన్నికల్లో టిడిపి టిక్కెట్ దక్కకపోయిన టిడిపి అభ్యర్థి గెలుపునకు శాయ శక్తుల కృషి చేశారు. అనంతరం 2019 ఎన్నికల్లో కూడా ప్రసాద్ బాబుకు టిక్కెట్ రాలేదు. మళ్లీ 2024 ఎన్నికల్లో అయిన టిక్కెట్ ఇస్తారని పలు సార్లు చంద్రబాబు నాయుడును అడిగిన ఫలితం లేకుండా పోయింది. తెలుగు దేశం పార్టీ అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని బాబు ఆదేశించినట్లు సమాచారం. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఖచ్చితంగా సముచ్చిత స్థానం కల్పిస్తానని హామీ ఇవ్వడంతో రాంప్రసాద్ రెడ్డి గెలుపునకు తండ్రి పాలకొండ్రాయుడు, తనయుడు ప్రసాద్ బాబులు కృషి చేశారు. ఇకపోతే దివంగత పాల కొండ్రాయుడు 4 ఏళ్లగా టిడిపి పార్టీని నమ్ముకుని పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. 1978లో రాజకీయ ఆరగ్రేటం చేసి జనతా పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు. 1983లో రాయచోటి అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే మహల్ హబీబుల్లా సతీమణి మహల్ షవరున్నిసా పై విజయం సాధించారు. అనంతరం ఎన్టీఆర్ టిడిపి పార్టీ స్థాపించి టిడిపిలోకి ఆహ్వానిచండంతో పాల కొండ్రాయుడు టిడిపిలో చేరి 1984 లో రాజంపేట పార్లమ్మెంటు స్థానానికి పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి అన్నయ్యగారి సాయి ప్రతాప్ పైవిజయం సాధించారు. అనంతరం 2004లో రాయచోటి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఆభ్యర్థిని శ్రీలత రెడ్డి పై విజయం సాధించారు. సుదీర్ఘకాలం గా టిడిపి పార్టీని నమ్ముకుని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న సుగవాసి కుటుంబంలోని ప్రసాద్ బాబుకు టిడిపి అధిష్టానం పార్లమెంటు జిల్లా అధ్యక్ష పదవి కల్పిస్తారని రాయచోటి ప్రజలు నాయకులు కార్యకర్తలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.

## చంద్రన్నే మాకు దిక్కు

**(మొదటి పేజీ తరువాయి)**బాధిత కుటుంబం టీడీపీలో యాక్టివ్‌గా పనిచేసే వారమని. ఈ క్రమంలో రైల్వేకోడూరు ఎమ్మెల్యే సీటు ఎటూ ఎస్సీ రిజర్వ్ డ్ సీటే కాబట్టి ఆ పార్టీ తరపున టికెట్ ఆశించామని. వేమన సతీష్ కు పార్టీలో మంచి పలుకుబడి ఉందని పెద్ద ఎత్తున ప్రచారం ఉండటంతో ఆయనను నమ్మామని, అప్పుడింత ఇప్పుడింత చొప్పున మొత్తం రూ.7కోట్లు ఇచ్చామని, కానీ టికెట్ రాలేదనీ, తమ డబ్బైనా తిరిగి ఇవ్వాలని కోరామని, కానీ పరుల సొమ్ము పాము వంటిదని, అదెప్పుడైనా కాటేస్తుందని గ్రహించని ఆయన తమ డబ్బు ఇవ్వలేదనీ, పైగా తమను బేదిరించాడనీ, దీంతో మా ఆయన అనారోగ్యం పాలై ఆస్పత్రి పాలయ్యారని ఆరోపించారు. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి తమ బాధ చెప్పుకొందామనుకున్నా తమకు ఆ అవకాశం రాకుండా ఆయన అడ్డుపడుతున్నాడనీ, అందుకని జడా శ్రావణకుమార్ అండతో మీడియాను ఆశ్రయించామన్నారూ. డబ్బులు ఇచ్చినట్టు ఆధారాలు ఉన్నాయా అని విలేకరులు ప్రశ్నించగా ఉన్నాయన్న ఆమె తాము ఆస్తులు అమ్మి ఇచ్చిన సొమ్ముతో ఆయన ఆస్తులు కొన్నారని, ఆ సమయం చూసినా ఇట్టే అర్థమైపోతుందని చెప్పారు. చంద్రబాబు నాయుడే తమకు న్యాయం చేయగలరన్నారు. ఈరోజు ఇంటికెళ్తే ఏం చేస్తారో కూడా తెలియదని, తమకేం జరిగినా సతీషన్ననే బాధ్యుడిని చెయ్యాలని కోరారు. జడా శ్రావణ్ మాట్లాడుతూ ఈ కుటుంబం తనకు చాలా రోజులుగా తెలుసన్నారు. వాళ్లు డబ్బులిచ్చి మోసపోయిన మాట నిజమేనన్నారు. దానికి సంబంధించిన కొన్ని వీడియోలు, కొన్ని రసీదులు కూడా ఉన్నాయన్నారు.

## 13న జరిగే మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని జయప్రదం చేయండి
### - గంగారపు రాందాస్ చౌదరి,చైర్మన్ జంగాల శివరాం రాయల్ పిలుపు
### - హాజరుకానున్న రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్,రాంప్రసాద్ రెడ్డి,సత్య కుమార్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి ప్రజల చిరకాల కల నెరవేరబోతుందని,అతి త్వరలో మదనపల్లి పట్టణం జిల్లాగా మారనున్నదని జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి తెలిపారు.శనివారం మదనపల్లి మార్కెట్ యార్డులో చైర్మన్ జంగాల శివరాం రాయల్‌తో కలిసి విలేకరుల సమావేశంలో రాందాస్ చౌదరి మాట్లాడారు.మదనపల్లి ప్రజల చిరకాల వాంఛ,న్యాయపరమైన డిమాండ్,అన్నివిధాలుగా అర్హతలు కలిగి ఉన్న మదనపల్లికి గత కొన్ని సంవత్సరాలుగా అన్యాయం జరుగుతుందని చెప్పారు.గత ఎన్నికల ముందు మదనపల్లి ప్రజల ఆకాంక్ష తీరుస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారన్నారు.ఈ హామీ మేరకు త్వరలోనే జిల్లా కాబోతున్న మదనపల్లి ప్రాంత ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నట్లు చెప్పారు.



## నీటిలో మునిగి వ్యక్తి మృతి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలం స్థానిక సురపు రాజు పల్లి బ్రిడ్జి వద్ద సాయంత్రం సుమారు 05.00 గంటల సమయంలో ఒక మగ వ్యక్తి సురపురాజుపల్లి బ్రిడ్జ్ కి పై వైపున సుమారు 200 మీటర్ల దూరానా నీటిలో మునిగి చనిపోయి ఉండినాడు. అతని వయస్సు సుమారు 30 నుండి 35 సంవత్సరాల మధ్యలో వుంటుంది, అతను చామనచాయ రంగులో వున్నాడు, అతను చనిపోయిన చోట నలుపు రంగు చెప్పులు మరియు తెలుపు %డ% నలుపు రంగు కలిగిన గళ్ళ టవల్ ఒకటి వున్నది, అతని మెడ లో ఒక నల్ల పూసల ప్లాస్టిక్ దండ ఉండి దానికి హనుమాన్ స్వామి లాకెట్ కలదు. సదరు వ్యక్తికి బీడీ త్రాగే అలవాటు కలిగి వున్ననాడు. ఈ వ్యక్తి వివరాలు తెలిసినవారు కోడూరు, 9121100577, ఇన్స్పెక్టర్ కోడూరు సెల్ నెంబర్ 9121100578 కి తెలుపగలరు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ కోకో పోటీలకు అర్షియా ఎంపిక



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట మండలం కొత్తబోయిన పల్లె పి.యం.శ్రీ ఎస్.జె.ఎస్.ఎం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థినీ అ ర్షియా ఉమ్మడి కడప జిల్లా తరపున రాష్ట్రస్థాయిలో జరుగు అండర్ 14 కబడ్డీ పోటీలకు మరియు అండర్ -14 కోకో పోటీలకు ఎంపికయ్యింది. ఈ మేరకు షేక్ అర్షియా విద్యార్థినీ ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు భారతి,పిడి మాస్టర్ డాక్టర్ ప్రణవి ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పశువులకు సబ్సిడీ దాణా పంపిణీ.



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె పశుగణాభివృద్ధి కేంద్రంలో శనివారం పాడి రైతుల పశువుల పాల ఉత్పత్తి, పోషణ కు 50 శాతం సబ్సిడీపై పశువుల దాణా పశువైద్య శాఖ ఏ.డి డాక్టర్ సుమిత్ర, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, జేవివో కిరణ్ పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏ.డి డాక్టర్ సుమిత్ర మాట్లాడుతూ మండలానికి పశువుల దాణా 37.5 టన్నులు 750 సంచుల పశువుల దాణా అర్హులైన రైతులకు పంపిణీ జరిగిందని రైతులు పాడి పశువులకు ఈ సబ్సిడీ దాణా సద్వినియోగం చేసుకొని పాల ఉత్పత్తి పెంచుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. పాడి రైతులు ఈ వర్షాకాలం పశువులకు సోకే అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సకాలంలో సంబంధిత పశువైద్య కేంద్రాలలో పశువైద్యం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శివానాయక్, రమణ, వాడు రైతులు పాల్గొన్నారు.

## శ్రీపీఠం మహాలక్ష్మి బంగారు విగ్రహానికి ప్రత్యేక పూజలు





**పీలేరు మేజర్ న్యూస్:** వేలూరు శ్రీపీఠం మహాలక్ష్మి అమ్మవారి బంగారు విగ్రహానికి పీలేరులో ప్రత్యేక పూజలు జరిగాయి. హైదరాబాదులో జరగనున్న కోటి దీపోత్సవ కార్యక్రమానికి శనివారం వేలూరు శ్రీపీఠం మహాలక్ష్మి అమ్మవారి బంగారు విగ్రహాన్ని అర్చక బృందం తీసుకు బయలుదేరింది. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిఏ సత్య కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు, స్థానిక పీలేరు - కడప జాతీయ రహదారిలోని దినకర హోటల్ సమీపంలో కొంత సమయం అమ్మవారి బంగారు విగ్రహ వాహనాన్ని ఆపారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన సూత్రం కిరణ్ కుమార్ శర్మ, శ్రీపీఠం అర్చకులతో కలసి అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యంతో పాటు మహా మంగళహారతి, తీర్థ, ప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఏ సత్య దంపతులు, దినకర్ హోటల్ అంజవేయలు దంపతులు, కిరణ్ కుమార్ శర్మ, లలిత దంపతులు, పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు హాజరై భక్తితో అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.



## ప్రసన్న వెంకటేశ్వర స్వామికి అభిషేకం

**సుండుపల్లి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం ముడుంపాడు గ్రామం ఎంజెఆర్ కాలనీ ఆరోగ్యపురం లో వెలిసిన శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయము నందు కార్తిక మాస మూడో శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజ, అలంకరణ అభిషేకాలు నిర్వహించారు అనంతరం స్వామివారికి నైవేద్యాన్ని సమర్పించారు అలాగే ఆంజనేయస్వామి కి గరుడ స్వామి ల వారికి అలంకరణ నైవేద్యం సమర్పించారు. అనంతరం వచ్చిన భక్తాదులు స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.





## ప్రజా ఉద్యమంతో కోటి సంతకాల సేకరణలో కొరముట్ల

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** వైయస్సార్ సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం పేరిట కోటి సంతకాల సేకరణలో భాగంగా శనివారం కొండూరు గ్రామపంచాయతీ నందు కడప పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులు కొండూరు అజయ్ రెడ్డి వైస్ ఎంపీపీ కొండూరు అజయ్ రెడ్డి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరుముట్ల శ్రీనివాసులు నిర్వహించారు. రాజంపేట పార్లమెంటు నియోజకవర్గల పరిశీలకులు సురేష్ బాబు పార్లమెంట్ అబ్జర్వర్ దేవనారాయణ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎంపీపీ సౌందర్య, సర్పంచ్ రామాంజనేయమ్మ, మండల కన్వీనర్ చక్ర పాణి,పెనగలూరు సర్పంచ్ వెంగల్ రెడ్డి, రైల్వే కోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి, ఉపసర్పంచ్ శివసాయి,పుల్లంపేట మండల కన్వీనర్ ముస్తాక్,పంచాయతి విభాగం నియోజకవర్గంఅధ్యక్షుడు మురే శంకర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి,ఈటమర్పూరం మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ ను సద్వినియోగం చేసుకోండి

**-ఒంటిమిట్ట బిజెపి మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు**



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగులు తప్ప కూలీలతో పాటు అందరు అర్హులేనని, తెల్ల రేషన్ కార్డు తప్పని సరిగా ఉండాలన్నారు. ఏడాదికి రూ 22 మాత్రమే చెల్లించాలన్నారు. 5 సంవత్సరాలు ఒకేసారి చెల్లించాలి, కేవలం 110/-రూ.. మాత్రమేనని, దీనిపై అవగాహన పెంచుకుందాం. అందరికీ చేరేలా చేయాలన్నారు. 1) 18 నుండి 55 ఉన్న స్త్రీ,పురుషులు అర్హులు. 2) ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఎలాంటి కూలీలైన, ఇతరులైన ఇందులో చేరవచ్చు. 3) రేషన్ కార్డు,ఆధార్ కార్డు,జిరాక్స్ జత చేయాలి. 4) బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్‌లో ఇవ్వాలన్నారు. దీనిద్వారా ప్రయోజనాలు చాలా ఉన్నాయన్నారు. పాలసీదారు సహజ మరణం పొందితే రూ. 1,30,000/-రులు ఇన్సూరెన్స్ 6.అలాగే ప్రమాద వశాత్తూ మరణం వల్ల రూ. 6,00000/- 7) ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు వుంటే ఒకొక్కరికి వివాహ నజరానాగా 30,000/-రూ,, 8) ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు 30,000/-రూ,,చొప్పున వచ్చే అవకాశం ఉంది. 9) 1 పాలసీ పొందిన తరువాత లబ్ధిదారునికి ప్రమాదం జరిగి 50% వికలాంగులుగా ఉంటే 2.50 లక్షలు,అదే 100% ఉంటే 5 లక్షల పరిహారం పొందే అవకాశం ఉంది. ఈ లేబర్ ఇన్సూరెన్స్ ఒకసారి 110/-రూ. చెల్లిస్తే 5 సంవత్సరాల వరకు చెల్లించనక్కర్లేదు. అంటే మీరు చెల్లించేది సంవత్సరానికి 22/-రూ,,అన్నమాటవెంటనే మీరు,మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు,బంధువు లందరిని చేర్పించండి. ఇలాంటి ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైనవి. కావున వెంటనే మీ మండలంలోని కార్మిక అధికారిని(లేబర్ ఆఫీసర్) గార్లను సంప్రదించండి. చివరగా ఒక్క మాట ఈ పథకంలోకి చాలా మందికార్మికులు మాత్రమే చేరవచ్చని అనుకుంటారు. అది కానే కాదు. తెల్ల రేషన్ కార్డు కలిగి వున్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులే. మీ అందరికీ విన్నపము జోక్స్,కార్టూన్లు పంపే బదులు ఈ మెసేజ్ పంపితే వివరాలు అందరూ తెలుసుకుంటారు. మీకు ఎన్ని గ్రూప్స్ ఉన్నాయె వాటన్నిటికీ సెండ్ చేయండి .ఈ సమాచారం ని కనీసం 3 గ్రూప్కు పంపించండి. ఎందుకంటే చాలా మంది అనారోగ్యంతో బాధపడుతున్నారు. 50 నుండి 60 సం రాల లోపు చనిపోతున్నారు.

## రబి సీజన్ లో మొదలైన వేరుశనగ సాగు



**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండల వ్యాప్తంగా రబి సీజన్ ప్రారంభం కావడంతో రైతులు వేరుశనగ సాగు ప్రారంభించారు. ఈ సందర్భంగా పకృతి వ్యవసాయ విభాగం మోడల్ మేకర్ వీర నాగయ్య రైతులకు తెలియజేస్తూ రబీలో వేరుశనగ సాగు చేస్తున్న రైతులందరూ రాజీలేని సూత్రాలు భాగంగా సరిహద్దు పంటలుగా రెండు వరసలు జొన్నలు రెండు వరుసలు సద్దలు వేసుకోవాలని తెలపడం జరిగింది ఎందుకంటే ప్రధాన పంటకు వచ్చే తెగుళ్లు చీడపీడల నుంచి ప్రధాన పండుగను కాపాడుకోవచ్చని( ఉదాహరణకు శరీరానికి కవచం లాగా షర్టు ఎంత ముఖ్యమో ప్రధాన పంటకు సరిహద్దు పంటలు అంతే ముఖ్యమని ) తెలిపారు. ఈ విధంగా జి రెడ్డి వారి పల్లికి చెందిన ఆదర్శ రైతు వెంకటరమణ వేరుశనగ పొలంలో మూడు ఎకరాల విస్తీర్ణంలో దగ్గర ఉండి రక్షక పంటలను వేయించడం జరిగిందని అలాగే మధ్యలో అలసంద ఒక వరుస ఎర్ర పంటలుగా ఆముదం వేసుకోవాలని దీనివల్ల లద్ద పురుగు గాని పచ్చపురుగులుగాని మొదటగా ఆముదపు ఆకులను నష్టపరిచేటప్పుడు గమనించి వేరుశనగ పంటను కాపాడుకోవచ్చని తెలిపారు.

## ఘనంగా గల్ఫ్ ముదిరాజ్ సంఘం ఎన్ఆర్ఐ కువైట్ వారి ఆధ్వర్యంలో వనభోజనాలు




**సుండుపల్లె మేజర్ న్యూస్:** కువైట్ దేశంలో అబసియా సెంట్రల్ స్కూల్ నందు గల్ఫ్ ముదిరాజ్ సంఘం ఎన్నారై కువైట్ వారి ఆధ్వర్యంలో ఘనంగా వనభోజనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో భద్రశక్తులతో నిర్వహించారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు అనంతరం వనభోజనాలకు అతిథులుగా వచ్చిన వారికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి గల్ఫ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కోడి నారాయణ, ఉపాధ్యక్షుడు ఆదినారాయణ, ముఖ్య ఆహ్వానితులుగా సుగవాసి యువసేన కంచన రెడ్డి శేఖర్ (ఎన్ఆర్ఐ టిడిపి ), ముద్దం వెంకటపతి, పరమేష్,డాన్స్ మాస్టర్ వేణు, కుమార్ రాయల్ టిడిపి పాల ఏకిరి అధ్యక్షుడు శ్రీహరి నాయుడు, టిడిపి నాయకుల వెంకట బుజ్జి, పరిటాల ట్రస్ట్ అధ్యక్షులు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
9 నవంబర్ 2025

# ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో పరిశోధన జర్నల్స్ పై అవగాహన సదస్సు

– ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మురళీధర్ కూర్ణి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో జనరేటివ్ ఏఐ టూల్స్ సహకారంతో పరిశోధన జర్నల్స్ మరియు పుస్తకాల నైతిక ప్రచురణ అనే అంశంపై శనివారం ఒకరోజు ఫ్యాకల్టీ వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మురళీధర్ కూర్ణి,ఆర్ అండ్ డి డీన్,అనంతలక్ష్మీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్,అనంతపురం హాజరయ్యారు.ఈ వర్క్‌షాప్ లో కళాశాల కరస్పాండెంట్ ఆర్.రామ మోహన్‌రెడ్డి, ప్రెసిడెంట్ ఎం.నాగమల్లారెడ్డిలు పాల్గొన్నారు.ఈ వర్క్‌షాప్‌లో డాక్టర్ మురళీధర్ కూర్ణి మాట్లాడుతూ జెనరేటివ్ ఏఐ టూల్స్ చాట్ జీపీటీ,జెమినీ,కోపైలట్ మొదలైనవి వాడకం వల్ల పరిశోధనా ప్రచురణలో తలెత్తే నైతిక సవాళు ్ల,మూలాధార ప్రామాణికత మరియు నైతిక ప్రచురణ ప్రాముఖ్యత వంటి అంశాలను అధ్యాపకులతో విశ్లేషించారు.ఆదిత్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ ఏఐ టూల్స్ వల్ల ప్రచురణ సులభతరం అయినా పరిశోధకులు వాటిపై పూర్తిగా ఆధారపడకూడదు. నిజమైన పరిశోధన మన విశ్లేషణా సామర్థ్యం, స్వతంత్ర ఆలోచన మరియు నైతిక దృక్పథంపై ఆధారపడాలని,భవిష్యత్తు తరాలు ఏఐని జాగ్రత్తగా,జ్ఞానపూర్వకంగా ఉపయోగించే విధంగా మారాలని ఆశిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యాల మాట్లాడుతూ నేటి తరానికి ఏఐ టూల్స్ అందించే సౌలభ్యం ఎంతో ఉన్నప్పటికీ,వాటి వెనుక ఉన్న బాధ్యతా భావం,నిజమైన సమాచార ప్రాముఖ్యత మరియు అకడమిక్ ఇన్‌టెగ్రిటీ గురించిన అవగాహన కూడా సమానంగా ఉండాలి.పరిశోధన అంటే కేవలం టూల్స్ ఉపయోగించడం కాదు అది ఒకసృజనాత్మక నైతిక ప్రక్రియ అని తెలిపారు. కళాశాల ఆర్ అండ్ డి కన్వీనర్ డాక్టర్ పి.గంగాధరరెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులలో పరిశోధన నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే కాక,వారిలో నైతిక అవగాహనను కల్పించుటకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని తెలిపారు. ఇందులో డీన్ అకడెమిక్స్ వి.వి.ఎన్.భాస్కర్, విభాగాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# నూతన డిసిఈబి కార్యదర్శి తాటిపర్తి గంగాధరంకు ఘన సన్మానం



**పీలేరు మేజర్‌న్యూస్** : జిల్లా స్థాయి డిస్ట్రిక్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు (డి.సి.ఈ.బి) కార్యదర్శిగా ఇటీవల నియమితులైన తాటిపర్తి గంగాధరం కు పీలేరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఘన సన్మానం చేశారు.శనివారం సాయంత్రం పీలేరు ఎం.ఆర్.సి కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి మరియు ఉప విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఈఓ లోకేశ్వర్ రెడ్డి మాట్లాడు తూ"జిల్లా స్థాయిలో మన పీలేరు మండలానికి డి.సి.ఈ.బి కార్యదర్శి పదవి రావడం గర్వకారణం. తాటిపర్తి గంగాధరం అను భవజ్ఞుడైన, క్రమశిక్షణ కలిగిన విద్యావేత్త. ఆయన సమ ర్థవంతమైన నాయ కత్వంలో డి.సి. ఈ.బి మరింత ఉన్నత స్థాయికి చేరుతుందనే నమ్మకం ఉంది" అని తెలిపారు.తాటిపర్తి గంగాధరం ను ప్రధానో పాధ్యా యులు పూలమాలతో అలం కరించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.తదుపరి, తాటిపర్తి గంగాధరం మాట్లాడుతూ"డి.సి.ఈ.బి కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించడం నాకు గౌరవంగా ఉంది. ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, పీలేరు మండలానికి మంచి పేరు తీసుకురావడమే నా లక్ష్యం. విద్యారంగ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శోభారాణి, రెడ్డప్ప, సురేంద్రనాథ్, నాగరత్నమ్మ, కిరణ్మయి, జైపాల్ రెడ్డి, రేణుక తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎం.ఆర్.సి సిబ్బంది మురళీధర్ రాజు, అశోక్, శ్వేత తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డా. ఎం సుబ్బారావుకి "బీష్మ ఎక్సలెన్స్ అవార్డ్ - 2025" పురస్కారం

**రాజంపేట, మేజర్‌న్యూస్** : అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేటకు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం డీన్ హెడ్ డా. ఎం. సుబ్బారావుకి ప్రతిష్ఠాత్మకమైన "బీష్మ ఎక్సలెన్స్ అవార్డ్ - 2025" పురస్కారం లభించింది. ఈ అవార్డు ఆయన విద్యా రంగంలో చూపిన అంకితభావం, పరిశోధనలో చేసిన విశిష్ట కృషి, మరియు విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడంలో అందించిన అపూర్వ సేవలకు గాను ప్రదానం చేయబడింది.ఈ అవార్డులను డా. బుద్ధ చంద్రశేఖర, ప్రధాన సమన్వయ అధికారి, ఏఐసీటీఈ , విద్యాశాఖ, భారత ప్రభుత్వం మరియు సీఈఓ, అనువాదిని ఏఐ వారు ప్రదానం చేశారు. ఈ సందర్భంలో ప్రొఫెసర్ చెకూరి శివరామకృష్ణ ప్రసాద్, వైస్ ఛాన్సలర్, జెఎన్‌టీయూకే కాకినాడ, మరియు శ్రీ డి. గణేశ్,



సీఈఓ, బ్రెయిన్ ఓ విజన్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పాల్గొని అవార్డులు అందజేశారు. ఈ ఘనమైన వేడుక టి–హబ్, హైదరాబాద్‌లో అద్భుతంగా జరిగింది.కార్యక్రమం లో జాతీయ మీడియా బ్రాండ్ ప్రమోటర్ చెక్రాల శివకుమార్ ప్రసాద్, ఎడ్యుకేషన్ కన్సల్టెంట్ సాయి నాయుడు, ట్రైన్ మై బ్రెయిన్ డైరెక్టర్ మల్లికార్జున, గుండ్ల నాగరాజు (అడ్వకేట్), నాగరాజు ముల్లె (ట్రైక్ హెల్త్ కేర్), తిరుమల తాతయ్య (హెచ్.ఆర్) తదితరులుపాల్గొన్నారు.వీరంతా విద్యారంగంలో గురువుల పాత్ర, వారి మార్గదర్శకత సమాజ నిర్మాణంలో కలిగించే ప్రభావం, మరియు నూతన భారత నిర్మాణంలో విద్యావేత్తల పాత్ర గురించి ప్రస్తావించారు.ఈ వేడుకలో 20 రాష్ట్రాల నుండి 250 మందికి పైగా విద్యావేత్తలు, సంస్థాధిపతులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన వారికి భారత్ ఎడ్యుకేషన్ ప్రైడ్ అవార్డులు కూడా ప్రదానం చేయబడ్డాయి.ఈ సందర్భంలోఅన్నమాచార్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా. సి. గంగిరెడ్డి, వైస్ ఛాన్సలర్ డా. ఈ. సాయి బాబా రెడ్డి, మరియు ఏఐటీఎస్ ప్రిన్సిపాల్ డా. ఎస్. ఎం.వి. నారాయణ డా. ఎం. సుబ్బారావుని హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఆయన సాధన సంస్థకు గర్వకారణమని పేర్కొన్నారు. డా. ఎం. సుబ్బారావు ఈ విజయం అన్నమాచార్య యూనివర్సిటీకి మరొక మైలురాయిగా నిలిచింది.

### అనారోగ్యంతో బాధపడుతూ, ప్రమాదాల్లో గాయపడిన వారికి

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద కుటుంబాలకు భద్రత



**పీలేరు మేజర్‌న్యూస్** : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.కలికిరి మండలం నగిరిపల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో పలు రకాల ప్రమాదాల్లో గాయపడి చికిత్స పొంది, అనారోగ్యబారిన పడి ప్రవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతూ,పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి లేఖ ఆధారంగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు 56 మందికి గాను 49 లక్షల 23 వేల 195 రూపాయలు చెక్కులను అందజేశారు. దాంతో పాటు టీడీపీ కార్యకర్తలు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరికి ఒక్కొక్కరికి ఐదు లక్షలు చెప్పున ఇద్దరి కుటుంబ సభ్యులకు ప్రమాద భీమా పది లక్షల రూపాయలు రెండు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు నియోజవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు చేయూతనందిస్తూకూటమిప్రభుత్వం అండగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి సహాయ నిధి, ప్రమాద భీమా లాంటి పథకాలుఆర్థికభరోసానిస్తూవిశ్వాసాన్ని నింపుతాయని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పరిష్కరిస్తూ అభివృద్ధి సంక్షేమం అందించాలని లక్ష్యంతోనే పనిచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.



# శ్రీ సీతా లక్ష్మణ హనుమ స్వమేత శ్రీరామచంద్రస్వామి స్వామి విగ్రహ ప్రతిష్ట



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్** : శనివారం ఓబులువారిపల్లి మండలం చిన్న ఓరుం పాడు దిగువపల్లి గ్రామ నందు శ్రీ సీతా లక్ష్మణ హనుమ స్వమేత శ్రీరామచంద్రస్వామి స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ శుభసందర్భంగా ఆలయ కమిటీ వారు, గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు స్వామివారిని దర్శించుకొనిన తర్వాత రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జీ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి హాజరై పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ వారు శాలువాలతో వరలక్ష్మిని సన్మానించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో నలుమూలల నుంచి భక్తులు తో పాటు కూటమి నాయుకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పుల్లంపేట మోడల్ స్కూల్‌కు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి స్కిల్ డెవలప్మెంట్ పోటీలో ఉత్తమ ప్రదర్శనతో ద్వితీయబహుమతిని సాధించి జిల్లాలో పుల్లంపేట పేరును ప్రకాశింపచేశారు.ఈ పోటీలో 'బ్లైండ్ స్టిక్ డిక్టేటర్ పరిశోధన' ప్రాజెక్ట్‌తో పాల్గొన్న పుల్లంపేట ఏపీ మోడల్ స్కూల్‌కు రెండవ స్థానం లభించింది. మొదటి బహుమతిని రాయచోటి హైస్కూల్ సాధించింది.పాఠశాల ప్రిన్సిపాల్ లీలా శ్రీహరి, విద్యార్థులుకార్తిక్,చైతన్య,లావణ్య, రేష్మాలను అభినందించారు.ఈ విజయం పాఠశాల విద్యార్థుల నైపుణ్యం, సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచింది కొనియాడారు .ఈ విజయంలో భాగస్వాములైన ఆక్యుపేషనల్ ఆటోమోటివ్ ఐటి ట్రైనర్లు గంగ చైతన్య, తేజ లకు కూడా అభినందనలు తెలిపారు.

# కార్యకర్తలకు అండగా ముక్కా సాయి వికాస్ రెడ్డి

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్** : మండలంలోని పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం ముక్కా సాయి వికాస్ రెడ్డి అందజేశారు. నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతాం అని యువనేత ముక్కా సాయివికాస్‌రెడ్డితెలిపారు.శనివారంఓబులవారిపల్లి మండలం గద్దలరేవుల పల్లి గ్రామంలో ఇటీవల సంఘ రాజు చంద్ర రాజు మరణించగా వారి భార్య సరస్వతికుఆర్థికసహాయంఅందించారు.అనంతరంఅదే గ్రామంలో ఉన్నటువంటి రేవూరి కృష్ణయ్య మరణించగా వారి భార్యకి ఆర్థిక సహాయం చేసిన రైల్వేకోడూరునియోజకవర్గ టిడిపి పార్టీఇంచార్జీ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి వారి కుటుంబాలకు పార్టీ తరఫునుంచి,వ్యక్తిగతంగా కానీ అన్నివిధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయుకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్ కుటుంబం హయాంలోనే రాయచోటిలో శాశ్వత అభివృద్ధి పనులు

■ కార్యకర్తల కష్ట నష్టాలలో ఎల్లవేళలా తోడుగా ఉంటా ■ సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందాం ■ రాయచోటి మున్సిపాలిటీలోని 17,32,33వ వార్డులలో రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** వైఎస్ కుటుంభం హయాంలోనే రాయచోటి ప్రాంతంలో శాశ్విత అభివృద్ధి పనులు జరిగాయని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి మున్సిపాలిటీలోని ఎగువ అబ్బవరం 17 వ వార్డు, పాత రాయచోటి 32 వ వార్డు,33 వ వార్డుల ప్రజలతో వైఎస్ ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు నిర్వహించిన రచ్చ బండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. రచ్చబండ కోటి సంతకాల సేకరణ కరపత్రాల ను విడుదల చేసి సంతకాలు చేయించారు.

జగన్ కృషి ఫలితంగా అభివృద్ధి కొత్త చరిత్ర రాసుకుంది : రాయచోటి ప్రాంతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలోనూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హయంలోనూ శాశ్విత అభివృద్ధి పనులు జరిగాయన్నారు. వెలిగల్లు, శ్రీనివాస పురం, జరికోన ప్రాజెక్ట్ లు, రాయచోటికి రింగ్ రోడ్డు, పట్టణానికి శాశ్విత త్రాగునీటి పరిష్కారం, అన్ని గ్రామాలలో గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,విలేజ్ క్లినిక్ ల నిర్మాణాలు జరిగాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలోనే 1.40 లక్షల శాశ్విత సచివాలయాల ఉద్యోగాలును కల్పించిన చరిత్ర జగన్ ది అని అన్నారు. రాయచోటిని జిల్లా కేంద్రం చేసిన ఘనత అప్పటి సీఎం వైఎస్ జగన్ కు దక్కుతుందన్నారు. జిల్లా కలెక్టరేట్, ఎస్పి కార్యాలయం సహా 95 శాఖల స్థాపన,నాలుగు నెలల్లోనే పోలీసు పరేడ్ గ్రౌండ్ అభివృద్ధి. ఆర్టిసి బస్టాండ్ విస్తరణ, వంద పడకల ఆసుపత్రి అభివృద్ధి పనులు, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ భవన నిర్మాణాలు, టిటిడి కల్యాణ మండపం, వైఎస్ఆర్ రైతు బజార్, రాయచోటి ఎంపిడిఓ కార్యాలయ భవనాలు, స్టేట్ గెస్ట్ హౌస్, డి.ఎస్పీ కార్యాలయం, మున్సిపల్ సభాభావనం, 4 పట్టణ ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణాలు, పట్టణంలో రహదారుల విస్తరణ, డైట్ హాస్టల్ ప్రాంగణంలో మున్సిపల్ పార్క్ నిర్మాణపు పనులు తదితర అభివృద్ధి పనులు, అదనపు త్రాగునీటి పథకాలు ఏర్పాటు, మున్సిపాలిటీని గ్రేడ్ 1 నుంచి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయించడం , పట్టణంలోని ఠాణా నుంచి చెన్న ముక్కపల్లె వరకు రహదారి విస్తరణ సుందరీ కరణ , ఎస్ ఎన్ కాలనీ నుంచి గుణ్ణికుంట్ల రింగ్ రోడ్డు వరకు రహదారి సుందరీకరణ పనులు,కోట్లాది రూపాయల వ్యయంతో పట్టణంలో రహదారుల నిర్మాణాలను చేపటామనిఆయన గుర్తు చేశారు.క్రికెట్ స్టేడియం, నగరవనంల పనులుదాదాపుపూర్తిచేశామన్నారు.శిల్పారామంపనుల ను మంజూరుచేయించి,పనులను ప్రారంభింప చేశామన్నారు.

కూటమి పాలనలో నిరుద్యోగులు మోసపోయారు.. ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామన్న హామీ, ఇప్పటి వరకు ఒక్క రూపాయికీ రూపం ఇవ్వలేదన్నారు.చదువు పూర్తయిన యువత పెద్ద ఆశలతో ఓటు వేసారు.కానీ కూటమి ప్రభుత్వం వారి భవిష్యత్తును , ఆశలను అడియాశలను చేస్తోందన్నారు.18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామన్నారు. మహిళల విశ్వాసాన్ని వంచించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే నన్నారు.

ఒక కొత్త పెన్షన్ లేదు..ఒక్క పక్కా గృహం మంజూరు కాలేదు... కూటమి ప్రభుత్వ పాలనలో స్పౌజ్ పెన్షన్లు మినహా ఒక్కకొత్త పెన్షన్ ఇవ్వలేదన్నారు. వికలాంగుల పెన్షన్లలోకూడాసదరంపేరుతో కోతలు వేస్తుండడం అన్యాయ మన్నారు.ఒక్క నూతన పక్కా గృహం కూడా మంజూరుకాలేదన్నారు.జగన్హయాంలోనియోజక వర్గ వ్యాప్తంగా20వేలపక్కాగృహాలుమంజూరుచేయించి, 95 జగనన్నకాలనీలును నిర్మింపచేసామని ఆయన గుర్తు చేశారు.

కార్యకర్తలు పార్టీ స్థంభాలు.. అన్యాయం జరిగితే సహించం..పార్టీ కార్యకర్తల పట్ల ఎల్లవేళలా భరోసా ఇచ్చిన శ్రీకాంత్ రెడ్డి, కార్యకర్తల సమస్యల విషయంలో రాజీకి అవకాశమే లేదన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే, పార్టీ పూర్తిగా వారి వెనుక నిలుస్తుందని స్పష్టం





చేశారు. పార్టీ కమిటీల బలోపేతానికి దిశానిర్దేశం చేస్తూ, అన్నిసామాజిక వర్గాల కమిటీలను బలోపేతం చేయాలని, త్వరలోనేవారికి గుర్తింపు కార్డులు అందిస్తామని చెప్పారు.

పార్టీ కమిటీలను బలోపేతం చేయాలి... పార్టీ కమిటీలను బలోపేతం చేయాలన్నారు. యువత, విద్యార్థి, మహిళ, ఎస్ సి,ఎస్ టి,బిసి, మైనారిటీ, సోషియల్ మీడియా తదితర విభాగాల కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు.

ప్రశాంతత,అభివృద్దే లక్ష్యంగా పనిచేసాం.. భూ అక్రమణలు, రౌడీయిజం, సివిల్ పంచాయితీలు, షెటిల్ మెంట్లు అవినీతికి తావు లేకుండా ప్రశాంతత, అభివృద్ధికి తాము ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి,కౌన్సిలర్ చంద్రశేఖర్,వాల్మీకి సంఘ జిల్లా అధ్య క్షుడు గువ్వల బుజ్జిబాబు, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతి నిధి విజయ్భాస్కర్,గోపాల్రెడ్డి, ఎస్సిసెల్ అధ్యక్షుడు రెడ్డేయ్య, ట్రేడ్యూనియన్అశోక్, వెంకట్రామిరెడ్డి, యూత్ అధ్య క్షుడు కొత్తపల్లె ఇంతియాజ్ ,మాజీ టూరిజండైరెక్టర్ కొత్తి మీరప్రసాద్. ముడేరుశ్రీను,జగన్మోహన్అశోక్చంద్రశేఖర్. నరేష్,దుర్గాప్రసాద్రెడ్డి,సహదేవ రెడ్డి,చింటు, విజ య శేఖర్, జిలాన్తదితరకార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట కోదండ రామయ్య సన్నిధిలో మాజీ దేవాదాయ శాఖ మంత్రి సి రామచంద్రయ్య



**ఒంటిమిట్ట,మేజర్న్యూస్ :** కోదండ రాముని దర్శించుకున్న మాజీ మంత్రి సిఆర్సి దేవదాయ శాఖ మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ టిడిపి సీనియర్ నాయకులు సి. రామచంద్రయ్య శనివారం ఉదయం స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది. రామచంద్రయ్య ఆయన కుటుంబ సభ్యులకు ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు మాజీ రాష్ట్రడైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య, మామిళ్ళ ఈశ్వర య్య స్వాగతం పలకడం జరిగింది. రామచంద్రయ్య సోదరుడు మహేంద్ర మనవరాలుకి పుట్టు వెంట్రుకలు శ్రీ కోదండ రాముని సన్నిధిలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రికి టిటిడి అధికారులు అర్చకులు స్వాగతం పలకడం జరిగింది.ఈ కార్యక్రమంలో గంగ పేరూరు కృష్ణారెడ్డి, రేవెళ్ల ముని శంకర్ మఠం రాజు బొబ్బిలి రాయుడు తదితరులు పాల్గొన్నారు.



## విశ్వం సీబీఎస్ఈ పాఠశాలలో అండర్ -19 నెట్బాల్ జిల్లా ఎంపికలు

– హాజరైన నెట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ డి.శ్రీనివాసులు రెడ్డి



**కురబలకోట,మేజర్న్యూస్ :** అంగళ్లు సమీపం లోని విశ్వం సీబీఎస్ఈ పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో శనివారం అండర్ - 19 బాలబాలికల నెట్బాల్ అసోసియేషన్ ఎంపికలను నిర్వహించింది.చిత్తూరు జిల్లా జట్టు కోసం ప్రతిభావంతులైన యువ నెట్బాల్ ఆటగాళ్లను గుర్తించడం ఈ ఎంపిక కార్యక్రమ లక్ష్యం.వివిధ పాఠశాలల నుండి 19 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న విద్యార్థులు పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించి,జిల్లా స్థాయి జట్టులో స్థానం కోసం పోటీ పడ్డారు.నెట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ డి.శ్రీనివాసులు రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంపస్లోని ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ రోజ్లిన్ ప్రియ మరియు ముఖ్య అతిథి శ్రీనివాసులు రెడ్డి ప్రారంభించారు. ప్రిన్సిపాల్ రోజ్లిన్ ప్రియ పిల్లలందరినీ ప్రోత్సహిస్తూ విద్యార్థులను ఉద్దేశించి ఆటల ప్రాముఖ్యత వివరించి పిల్లలందరూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంతో విశ్వం సీబీ ఎస్ఈ పాఠశాల యువ అథ్లెట్లు తమ సామర్థ్యాలను ప్రదర్శించడానికి ఒక వేదికను అందించింది.మ్యాచ్లు ముగిసి,అర్హత కలిగిన అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించిన తర్వాత ఎంపిక ప్రక్రియ పూర్తయింది.ఎంపికైన విశ్వం పాఠశాల బాలుర జాబితా జి.భరత్,ఎస్.ఖాసిం అహమ్మద్ ,రెడ్డి,ఆర్.సాయి సంతోష్,కే.విశాల్,ఆర్.రెడ్డి శేఖర్, ఎం.రవితేజ, ఎం.సుశాంత్ అదేవిధంగా బాలికల జాబితా ఎం.ఐశ్వర్య, ఎన్.నజియా ,కే.యజ్ఞశ్రీ, వి.హదీసున్,బి.తేజశ్రీజి.పల్లవి,ఎన్.రిజ్వానా భాను,పి.దివ్యలత, ఎల్.ప్రహలక్ష్మి, జే.హారిక, టి.సాయా రంజిత తదితరులు ఎంపికయ్యారు. వీరిని విశ్వం విద్యాసంస్థల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ జరగబోయే జిల్లాస్థాయి పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ ఎంపిక ప్రక్రియ విశ్వం పాఠశాలలోజరిగినందుకునెట్ బాల్ అసోసి యేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి నందుకు విశ్వం స్కూల్ పిఈటిలను ఇతర పాఠశాలల పీఈటీలను ప్రత్యేకంగా అభినందించారు.




## వీధి కుక్కల స్వైర విహారం



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రంలో వీధి కుక్కలు అధిక సంఖ్యలో రోడ్లపై స్వైర విహారం చేస్తున్నాయి. రోడ్లపై వాహనదారులు పాదచారులు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. సుండుపల్లి మండలం లో వందల సంఖ్యలో వీధి కుక్కలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇటీవల సుప్రీంకోర్టు రాష్ట్రాలకు నోటీసులు ఇచ్చిన ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం శోచనీయం.

## నారాయణరెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన గుట్ట బాబు

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** మండిపల్లి నారాయణరెడ్డి పార్తివదేహానికి నివాళులర్పించిన టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్, కోడూర్ అబ్జర్వర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు( గుట్ట బాబు.) శనివారం నాగిరెడ్డి గారి పల్లి గ్రామం బండకాడపల్లికి చెందిన టిడిపి నాయకులు యువగలం కోఆర్డినేటర్ మండిపల్లి సిద్ధారెడ్డి తండ్రిగారైన మండిపల్లి నారాయణరెడ్డి మరణ వార్త తెలుసుకొని వారి స్వగ్రామానికి వెళ్లి పార్థివదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాళ్లపల్లి వేణుగోపాల్ నాయుడు రంగానివెంకటరమణ నాయుడు, చింత మానుబ్రహ్మయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## యాచకులకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ సభ్యులు

**నందలూరు మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్పెషల్ పోలీస్ ఎస్ఐ లు మన్నెం రామమోహన్ జి.వి. సుబ్బరాజు ల వితరణ తో శనివారం నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయ ఆవరణలో అనాధ యాచకులకు దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది. అనాధలకు, వృద్ధులకు శీతాకాలం సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేయటం ద్వారా వారికి ఉపయోగ పడగలవు అని ఈ కార్యక్రమాన్ని చేయటం జరిగిందని ఎస్ఐ మన్నెం. రామ మోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మన్నెం రామమోహన్. , ఎస్ ఐజి. విసుబ్బరాజు, లయన్ కుర్రా మణి యాదవ్, ఉప్పు శెట్టి సుధీర్, మోడపోతుల రాము, గురు ప్రసాద్, గంధం గంగాధర్, గండికోట కృష్ణ, తీగల కుంట వెంకటేష్, గుండు సురేష్, కొర్లకుంట సుబ్బరామయ్య పాల్గొన్నారు.

## యువ గళం సిద్ధారెడ్డికి పితృవియోగం



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** టిడిపి నాయకులు యువగలం కోఆర్డినేటర్ మండపల్లి సిద్ధారెడ్డికి పితృవియోగం కలిగింది. సిద్ధారెడ్డి తండ్రి మండిపల్లి నారాయణరెడ్డి (87)శనివారం తుది శ్వాస విడిచారు. సంబేపల్లి మండలం నాగిరెడ్డి గారి పల్లి గ్రామం బండకాడపల్లిలో వీరు నివాసం ఉన్నారు .గత కొద్దిరోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ తిరుపతిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విధించారు. నారాయణరెడ్డి పార్థివ దేహాన్ని స్వగ్రామమైన బండకాడపల్లికు తీసుకు వచ్చారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు బండకాడ పల్లెలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుమారుడు యువగళం సిద్ధారెడ్డి తెలిపారు.

## నేడు అరవింద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**కేవిపల్లి, మేజర్‌న్యూస్ :** కంభం వారి పల్లి (కె.వి పల్లి) మండలం ప్రభుత్వ వైద్యశాల నందు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజల సహకారంతో శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి (తిరుపతి) ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాకులు తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కంభం వారి పల్లి మండల ప్రజలు చుట్టుపక్కల మండల ప్రజలు సద్వినియోగం చేసుకొని ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవాలని అలాగే ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కంటి ఆపరేషన్ వైద్యులు నిర్ణయిస్తే ఉచితముగా శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆస్పత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి వైద్య ఆపరేషన్ చేయబడునని అరవింద కంటి వైద్య హాస్పిటల్ యజమాన్యం అలాగే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న నిర్వహకులు తెలియజేశారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ





**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు,చిత్తూరు రోడ్డు మార్గం భాస్కర్ ఐటీ కాలేజ్ సమీపంలోరోడ్డుప్రమాదంజరిగింది.రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనిఇద్దరికి తీవ్రగాయాలుఅయ్యాయి.వివరాల్లోకివెళ్తే పీలేరులోని ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్న మునీశ్వర మేస్త్రి పని నిమిత్తం ఇందిరమ్మ కాలనీ నుంచి పీలేరు వైపు వస్తుండగా, మరోవైపు రాజీవ్ నగర్ కాలనీకి చెందిన యాసిన్, నారాయణ స్కూల్‌లో పనిచేస్తున్నాడు. అతను ఎంజె ఆర్ కాలేజ్ నుంచి పీలేరు వైపు వెళ్తుండగా, చిత్తూరు రోడ్డులోని భాస్కర్ ఐటీ కాలేజ్ దగ్గర ఈ ప్రమాదం జరిగింది.ఢీకొనడంతో మేస్త్రి మునీశ్వరకు కుడి కాలుకు తీవ్రగాయంకాగా,యాసిన్‌కుడి చేతికి గాయమైంది. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌ద్వారా ప్రభుత్వం ఆసుపత్రి తరలించారు. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారిస్తున్నారు

# మదనపల్లి జిల్లా హామీని నెరవేర్చిన కూటమి ప్రభుత్వం

- నాటి ఉద్యమాల ఫలితంగానే జిల్లా కల సాకారం
- సీఎం చంద్రబాబు,ఎమ్మెల్యే షాజహాన్ బాషాలకు కృతజ్ఞతలు
- ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి హర్షం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నాటి ఉద్యమాల ఫలితంగానే మదనపల్లి జిల్లా సాకారమైందని ఏపీఎస్ ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) స్పష్టం చేశారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం జిల్లాల పునర్విభజన సమయంలో మదనపల్లి జిల్లా ఏర్పాటు చేయకుండా ఇక్కడ ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు.జిల్లాల పునర్విభజన కాకమునుపే మదనపల్లి జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో తాము జిల్లా సాధనలో భాగస్వాములు కావడం జరిగిందన్నారు. అప్పటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం జిల్లా సాధన సమితి నాయకులతో పాటు తమపై అక్రమ కేసులు బనాయించిందన్నారు.తనపై ఏడు కేసులు పెట్టిందని ఆరోపించారు.అయినప్పటికీ తాము వెనక్కి తగ్గకుండా పోరాటాలు చేశామన్నారు. అయితే యువగళం పాదయాత్రలో ప్రస్తుతం మంత్రి నారా లోకేష్,ఎన్నికలకు ముందు మదనపల్లి పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మదనపల్లి జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు.2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నూతన జిల్లాల ఏర్పాటుపై మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసిందన్నారు.మంత్రివర్గ ఉప సంఘం మదనపల్లి జిల్లా ఏర్పాటుకు ఆమోదం తెలపడం హర్షణీయమన్నారు.త్వరలోనే సీఎం చంద్రబాబు నాయుడు మదనపల్లి జిల్లాపై అధికారిక ప్రకటన చేయనున్నారని,దీంతో దశాబ్దాల ప్రజల ఆకాంక్ష నెరవేరనున్నదని వెల్లడిం చారు.మదనపల్లి జిల్లా ఏర్పాటయితే పరిశ్రమలు ఏర్పాటై,ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని,వ్యాపార రంగం అభివృద్ధి సాధిస్తుందని వెల్లడించారు.నాడు మదనపల్లి జిల్లాపై వైసీపీ ప్రభుత్వం మాట తప్పితే,నేడు మదనపల్లి జిల్లాను ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం మాట నిలుపుకుందని ప్రశంసించారు.అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా శాసనసభ సమావేశాల్లో మదనపల్లి జిల్లా ఆవశ్యకతపై గళం వినిపించారని కొనియాడారు.సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఎమ్మెల్యే షాజహాన్ బాషాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాన న్నారు. చారిత్రాత్మక నేపథ్యం కలిగిన మదనపల్లి జిల్లా ఏర్పాటు కావడం సరికొత్త అధ్యాయమని,ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## ఏఐసిటిఈ సహకారంతో మిట్స్ యూనివర్శిటీలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అఖిల భారత సాకేంతిక విద్యా మండలి (ఏఐసిటిఈ) న్యూఢిల్లీ వారి సహకారంతో మదనపల్లి సమీపంలోని (మదనపల్లి ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డేటా సైన్స్ విభాగము వారు వారం రోజుల పాటు స్మార్ట్ సీటీ మరియు మొబిలిటీ డెవలప్మెంటుపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసినందుకుగాను శనివారం



మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ డాక్టర్ సి.యువరాజ్,విభాగధిపతి డాక్టర్ ఎస్.కుసుమ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.మంజులకు అభినందనలు తెలియజేశారు.ఈ సదస్సుకు సహాయ,సహకారం అందించిన అఖిల భారత సాకేంతిక విద్యా మండలి వారు లక్ష రూపాయలు నగదు సహకారాన్ని అందించారు.ఈ సహాయ, సహకారాలను అందించిన అఖిల భారత సాకేంతిక విద్యామండలి వారికి మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఛాన్సిలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సిలర్ ఎన్.ద్వారకానాథ్,వైస్ ఛాన్సిలర్ డాక్టర్ సి.యువరాజ్ కృతజ్ఞతలు మరియు విజయవంతంగా పూర్తిచేసిన అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా శ్రీ భక్త కనక దాస 538వ జయంతి ఉత్సవాలు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి నందు కురుబ సంఘం నాయకులు భక్త కనకదాసు 538వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో జిల్లా మరియు రాష్ట్ర కురుబ సంఘం నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు కనకదాసు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ కర్ణాటక సంగీతం తాత్వికవేత్త పేదల పట్ల ప్రేమాభిమానాలు కలిగినటువంటి భక్త కనకదాస వారిని వేనోళ్ళ కొనియాడారు. అనంతరం అన్నదాన వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు తరిగొండ ఈశ్వరయ్య మాట్లాడుతూ అంతటి మహానుభావుల



యొక్క జయంతిని నిర్వహించేటువంటి భాగ్యం కలిగినందుకు జీవితం ధన్యమని వారి యొక్క జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శప్రాయంగా ఆదర్శప్రాయంగా తీసుకోవాలని తెలిపారు .అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కురువ సంఘం లయన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ తాత్వికవేత్త సామాజిక స్పృహ సంగీత కళాకారులు హరికథా పితామహులు అయినటువంటి భక్త కనకదాస యొక్క జీవితం ఆదర్శనీయమని వారి యొక్క జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు .అనంతరం అడ్వకేట్ రవిశంకర్ మాట్లాడుతూ ధార్మికవేత్త అయినటువంటి భక్త కనకదాసు జీవితాన్నిఎల్లవేళలాప్రతి ఒక్కరూ ఆదర్శప్రాయంగా నిలుపుకోవాలని వారి యొక్క జీవితాన్ని మన యొక్క జీవితంలో ఎల్లవేళలా గుర్తుంచుకొని మార్గదర్శకంగానిలవాలనికోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కురుబ నాయకులు సుధాకర్, అంకిశెట్టిపల్లి జబ్బల రెడ్డప్ప, మదనపల్లి మడికయుల శివాలయం చైర్మన్ కొప్పల వెంకటరమణ, మురళీ కుమార్, రెడ్డన్న, నాగేంద్ర, రమణయ్య, రవి, చంద్ర మోహన్ తదితరులు మరియు సంఘ సభ్యులు అందరూ విరివిగా పాల్గొన్నారు.

## ఘనంగా జల్లా సురేష్ నాయుడి నూతన గృహప్రవేశ కార్యక్రమం

**– హాజరైన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి**



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మండలంలోని డేగాని పల్లిలో వైఎస్ఆర్సిపి నాయకులు జల్లా సురేష్ నాయుడు నూతన గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది.స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి ఈ గృహప్రవేశానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి హాజరయ్యారు.ముందుగా ఎమ్మెల్యేకి సురేష్ నాయుడు కుటుంబ సభ్యులు అపూర్వ స్వాగతం పలికారు.ఇందులో భాగంగా ప్రత్యేక పూజలో ఆయన పాల్గొని సురేష్ నాయుడు కుటుంబ సభ్యులకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక వైసిపి నాయకులతో కాసేపు ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్,మాజీ జెడ్పిటిసి ప్రదీప్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు సి.ఆర్ చిన్నికృష్ణ,మాజీ సచివాలయ కన్వీనర్ కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి,గుమ్మడికాయల చాంద్ బాషా,వైసిపి నాయకులు బిసి కాలనీ బాబాజాన్,పాగొండ రఫీ,తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే జహా సహకారంతో శరవేగంగా కోళ్లబైలు అభివృద్ధి

- రూ.4.5 కోట్లతో 39 సిసి రోడ్ల నిర్మాణం
- అభివృద్ధిపై మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదు
- కోళ్లబైలు ఇంఛార్జ్ శ్రీనివాసులు నాయుడు స్పష్టం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అభివృద్ధి సంక్షేమానికి టిడిపి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, కోళ్లబైలు పంచాయతీలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు జరిగాయని కోళ్లబైలు టిడిపి ఇంఛార్జ్ రాటకొండ శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు.శనివారం బెంగళూరు బస్టాండులోని స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోళ్లబైలు పంచాయతీలో 14 వేలకు పైగా జనాభా ఉన్నారని,5 వేల మంది వరకు ఓటర్లు ఉన్నారని, అయితే గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఏ ఒక్క అభివృద్ధి పని జరగలేదన్నారు.ఒక్క రోడ్డు వేయ లేదని కాలువ,నిర్మించలేదని విమర్శించారు. కూటమి సర్కార్ అధికారం చేపట్టిన 16 నెలల్లో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా కోళ్లబైలు పంచాయతీపై ప్రత్యేక దృష్టి సారించి రూ.4.5 కోట్ల నిధులతో 39 రోడ్లను వేయించడం జరిగిందన్నారు.అంతేకాకుండా కోళ్లబైలులో 12 వీధులకు పైపులైన్లు ఏర్పాటు చేసి మంచినీటి సరఫరా చేయడం జరిగిందన్నారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క అభివృద్ధి పని చేయకుండా తమ ప్రభుత్వంలో నిధులు కేటాయించామని వైసిపి నేత నిసార్ అహ్మద్ చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.గత ప్రభుత్వంలో రోడ్లు లేక అదే ప్రాంతంలో వరి నాట్లు నాటిన సంగతి మరచిపోయారా అని ప్రశ్నించారు.డేటా సెంటరును తామే తెచ్చామని వైసీపి అధ్యక్షుడు జగన్ చెప్పుకుంటున్నట్లు నిసార్ అహ్మద్ మతిభ్రమించి తామే నిధులు కేటాయించామని డప్పు కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.గతంలో పంచాయతీ రాజ్ ఏఈగా పని చేసిన నువ్వు ఇలా అబద్ధాలు ప్రచారం చేయడం తగదని హితవు పలికారు.వైసిపీ హయాంలో నేతలు భూకబ్జాలకు పాల్పడ్డారని, ప్రభుత్వం వంద ఇళ్లు మంజూరు చేస్తే 200 ఇంటి స్థలాలు ఆక్రమించుకుని అమ్ముకున్నారన్నారు. నిస్సార్ అహ్మదుకు చిత్తశుద్ధి ఉంటే వైసిపి చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా కోళ్లబైలు పంచాయతీకి చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తామెన్నడూ సిద్దంగా ఉన్నామని చర్చకు మీరు సిద్దమా అని సవాల్ విసిరారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికలలో వైసిపి అడ్రస్ గల్లంతయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కోళ్లబైలు ఉప సర్పంచ్ శ్రీనాథ్, టిఎన్టియుసి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి,వేణుగోపాల్ నాయుడు, బీసీ జనరల్ సెక్రెటరీరెడ్డిశేఖర్‌నాయుడు,నరసింహనా యుడు, పళ్ళ రామచంద్ర,సాంబశివ,పూజారి అంజి,వైవీ రెడ్డి,కోన రమణ,హెూటల్ శంకర, భాస్కర,పవన్, బండి గోపాల్,నరేంద్ర 35 వార్డ్ డి.రమేష్ రెడ్డి,బాలమాలి శేఖర్,యూనిట్ ఇంచార్జ్ జీవి నాయుడు,మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఏకగ్రీవం

- జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా ఎస్.శ్రీలక్ష్మి,పి.రాజేశ్వరి
- 33 మందితో అన్నమయ్య జిల్లా కమిటి ఏర్పాటు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా కమిటీ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్.శ్రీలక్ష్మి,పి.రాజేశ్వరి తిరిగి ఎన్నికయ్యారు.కోశాధికారిగా యం.గౌరి మొదటిసారి ఎన్నిక అయ్యింది.మదనపల్లెలో జరుగుతున్న సంఘ రెండవ జిల్లా మహాసభ శనివారం నాడు నూతన కమిటీని ఎన్నుకుంది.13మంది ఆఫీస్ బేరర్లు,33మందితో జిల్లా కమిటీ ఏర్పడింది.కమిటీని మహాసభ ఏకగ్రీవంగా అమోదించింది.జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్.శ్రీలక్ష్మి, పి.రాజేశ్వరి,కోశాధికారిగా యం.గౌరి, వర్కింగ్ ప్రెసిడెంటుగాఎస్.ఓబుళమ్మ,ఆర్గనైజింగ్ సెక్రటరీగా డి.భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షులుగా శ్రీవాణి ,ఈశ్వరమ్మ,యల్లమ్మ,సంపూర్ణ సహాయ కార్య దర్శులుగా గంగాదేవి, భూకైలేశ్వరి, ప్రమీల, వసంతతదితరులు ఎన్నికయ్యారు.ఈ మహా సభ లకు పరిశీలకులుగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ పాల్గొన్నారు. సీఐటీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు,సిఐటియు జిల్లా కోశాధికారి టి.హరిశర్మ,ఐద్వా జిల్లా కార్యదర్శియం.భాగ్యమ్మ తదితరులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి అంగన్వాడీలు పాల్గొన్నారు.

# జొహ్రాన్ పోరాటపటిమ స్ఫూర్తిదాయకం

- వాల్మీకిపురంలో న్యూయార్క్ మేయర్ విజయోత్సవ సంబరాలు



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహానగరం న్యూయార్క్ కార్పొరేషన్ ఎన్నికల్లోభారతసంతతికి చెందిన జొహ్రాన్ మమ్దానీ విజయం సాధించడం భారతీయులకు గర్వకారణమని రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్,మాజీ సర్పంచ్ సురేష్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం వాల్మీకిపురంలో పార్టీలు,కుల మతాలకు అతీతంగా జొహ్రాన్ మమ్దానీ విజయోత్సవ సంబరాలు నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థకు కేంద్రంగా చెప్పుకునే న్యూయార్క్ మహానగర మేయర్ ఎన్నికల్లో డెమోక్రటిక్ సోషలిస్ట్‌గా చెప్పుకునే సామాజిక కార్యకర్త జొహ్రాన్ మమ్దానీ సంచలన విజయం సాధించి చరిత్రను సృష్టించా రన్నారు. జొహ్రాన్ మమ్దానీ గెలుపు రాజకీయాల్లో సరికొత్త నాయకత్వ శకానికి మార్గం చూపిందని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్,ఇజ్రాయిల్ దేశంలోని శక్తివంతమైన నేతలు న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో జొహ్రాన్ మమ్దానీని ఓడించేం దుకు సర్వశక్తులు ఒడ్డినా,న్యూయార్క్ ప్రజలు జొహ్రాన్ మమ్దానీ వెంట నిలిచి ప్రజాస్వామ్యానికి సరికొత్త నిర్వచనం చెప్పారన్నారు.జొహ్రాన్ మమ్దానీ తల్లి మీరా నాయర్ ప్రపంచంలోనే ప్రసిద్ధ సినీ దర్శకురాలిగా పేరొందారని,పరాయి దేశాల్లో స్థానం కోసం పెనుగులాడే వలస జీవుల కథలు ,మానవ పరిణామ క్రమం,వివిధ సంస్కృతులను ఇనుమడింపజేసే అంశాలతో కూడిన సినిమాలకు మీరా నాయర్ దర్శకత్వం వహించి గతంలో ఆస్కార్ అవార్డుకు కూడా నామినేట్ అయ్యార న్నారు.తల్లి ఆలోచన విధానాలతో ప్రభావితుడైన జొహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయరుగా విజయం సాధించి ప్రపంచ దృష్టిని ఆకట్టుకున్నార న్నారు.న్యూయార్క్ ఎన్నికల్లో ఆయన భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఆశయాలను ప్రచారం చేసి అక్కడి ప్రజలమనసులనుదోచుకున్నారని,యువత జొహ్రాన్ మమ్దానీనిఆదర్శంగాతీసుకొని రాజకీయ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాల న్నారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ రెడ్డెప్ప రెడ్డి, మాజీ సర్పంచ్ విశ్వనాద్ రెడ్డి,నాయకులు రవి, రాయుడు, కేశవరెడ్డి, చిన్నరెడ్డపరెడ్డి, సుధాకర్, విశ్వనాథ్ ,శ్రీకాంత్,శేఖర్ నాయుడు,మైనారిటీ నాయకులు ఖాదర్ బాషా,అమీన్ పీర్,సమీ, జాకీర్, జబీవుల్లా, ఇంతియాజ్,బషీర్,రహీం తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల ప్రహరీ గోడ,తరగతి గదిని నిర్మించండి

- ఎంఈఓకు విద్యార్థుల తల్లిదండ్రులు వినతి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం,కనసానివారిపల్లి పంచాయతీ,దిగువబోయపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు శనివారం ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతి గురించి చర్చించారు.విద్యార్థులు చక్కగా వర్క్ బుక్స్ ఇంటిపని చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్త పరిచారు.ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు వి.నస్రీన్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంటిదగ్గర సెల్ ఫోన్స్ వాడకుండా హెూమ్ వర్క్ మీద దృష్టి పెట్టేటట్లు చూడాలని కోరారు.ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రుల తరపున శ్రీనివాసులు మరియు రామ్మూర్తి మాట్లాడుతూ మా పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని,పాఠశాల శిథిలా వ్యవస్థలో ఉన్న పాత తరగతి గదిని పడగొట్టాలని కోరారు.ఈ సమావేశమానికి ద్వారకనాథ్ ఎంఈఓ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ పాఠశాలలో పనిచేస్తున్న నస్రీన్ అనే ఉపాధ్యాయురాలు చక్కగా పాఠ్యాంశాలు భోదిస్తారని 1వ తరగతి నుండే స్పోకెన్ ఇంగ్లీష్‌హిందీ విద్యార్థులకు నేర్పించడం చాలా మంచి పరిణామమన్నారు.నస్రీన్ కృత్యాధార భోధన గావిస్తూ ఆటలు,పాటల ద్వారా విద్యార్థులకు చక్కగా భోదన చేస్తున్నారని తన స్వంత నిధులతో పాఠశాలకు రంగులు వేయించి నేమ్ బోర్డు వ్రాయించి పాఠశాలను సర్వాంగ సుందరముగా ఉంచినందులకు,12 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలను 21 మంది విద్యార్థుల సంఖ్యను పెంచిందని ప్రశంసించారు.ప్రైవేట్ స్కూల్ కి వెళ్లే విద్యార్థులు కూడా ఈ పాఠశాలలో చేరి చక్కగా విద్యా సామర్థ్యాలు సాధించారని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఎంఈఓ నస్రీన్ ని ఘనంగా సన్మానించారు.

## కనసానివారిపల్లి చెరువు సమస్య పరిష్కారం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని కనాసానివారిపల్లి ప్రజలు గత ఆరుసంవత్సరాలుగా రోడ్డు మార్గంలో నిల్వ నీటి మళ్లింపును కొంతమంది భూమి సొంతదారులు వ్యక్తిగత గొడవలతో చెరువుకు ఆపినవిషయం తెలిసిందే.ఈ విషయాన్ని కురబలకోట మండల ఎంపీడీఓ గారి దృష్టికి తీసుకెళ్లగా భూ హక్కుదారులతో మాట్లాడి త్వరితగతిన మరమ్మతులపనులు చేయిచి చెరువుకు కాలువ తీసి నీటినిల్వను చెరువుకు మళ్లించడంతో పల్లెకు వెళ్లే రహదారికూడా బాగుచెయ్యడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సమస్య పరిష్కరించడంలో ప్రధాన పాత్ర వహించిన ఇరిగేషన్ డి.ఈ మరియు ఎంపీడీఓగంగయ్య,ముడివేడు ఎస్.ఐమధురామచంద్రుడుకు ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు.ఇందులోపీసీశ్రీనివాసులు పాల్గొని సమస్యను పరిష్కరించారు.

# సొరకాయలపేట డ్వాక్రా సంఘాల్లో రుణాల దందా..!

**కె.వి పల్లి మేజర్‌న్యూస్ :** కె.వి పల్లి మండలం, సొరకాయలపేట గ్రామంలోని డ్వాక్రా సంఘాల మధ్య రుణాల వ్యవహారంలో తీవ్ర అన్యాయాలు, అవకతవకలు వెలుగుచూస్తున్నాయి. సీసీ (క్లస్టర్ కోఆర్డినేటర్) జోక్యం తగదంటూ పలు సంఘాలు ఆవేదన వ్యక్తం చేశాయి. అయితే సీసీ చేతిలో కీలు బొమ్మలుగా కొందరు మహిళలు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. "సీసీ తానా అంటే తందానా" అంటూ బ్యాంకు మేనేజర్లు, కొందరు మహిళలు కూడా అనుసరిస్తున్నారని స్థానికులు విమర్శించారు. "మేమేమీ తక్కువ కాదం... మా హక్కులు మాకు కావాలి" అంటూ సంఘ సభ్యులు, సీసీ తీరుపై తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇదంతా జరుగుతున్నా పర్యవేక్షక అధికారులు, ముఖ్యంగా ఎపిఎం పట్టించుకోవడంలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో ఎస్‌హెచ్‌జీరుణాలమంజూరులోమభ్యపెట్టే విధానాలు జరుగుతున్నా యంటూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని బాధిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ట్రాఫిక్ నిబంధనలు దుకాణదారులు పాటించకపోతే చర్యలు తప్పవు



రైల్వే కోడూరు సిఐ వెంకటేశ్వర్లు

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** ఇటు మధ్యకాలంలోనే ప్రతి దుకాణదారుడు దగ్గరకు వెళ్లి వారి దుకాణాల వద్ద ట్రాఫిక్ అడ్డంగా ఉన్న వాటిని తొలగించి సహకరించాలని చెప్పి వచ్చిన యధా పరిస్థితి గా వ్యవహరించడం దుకాణాదారుల పట్ల గట్టి చర్యలు చేపట్టాల్సి వస్తుందని. రైల్వే కోడూరు సిఐ వెంకటేశ్వర్లు ,వెల్లడించారు. శనివారం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే అటు వాహనదా రులకు ప్రజలకు ఇబ్బందులు తప్పవని ఆ సమస్యను దృష్టిలో పెట్టుకుని ప్రతి దుకాణదారుడు దగ్గరకు వెళ్లి రోడ్డుకి అడ్డంగా ఉన్న వాటిని తొలగించుకుని ట్రాఫిక్కు అంతరాయం జరగకుండా చూడాలని వివరించివచ్చిన ఎక్కడి గొంగడే అక్కడ అన్నట్టుగా తయారైంది చిట్వేలి పాత బస్టాండ్ పరిస్థితి అని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుకాణదా రులకు హెచ్చరించారు. రోడ్డుకు అడ్డంగా పెట్టడమే కాక రోడ్డు మీద ఇష్టానుసారంగా కూరగాయల దుకాణ వారు చెత్త వేయడం దారుణం అన్నారు. కుళ్ళు కంపు కొడుతూ ప్రజలు ఇబ్బందులు మీకు పట్టవా అని ఆయన ప్రశ్నించారు. పూల దుకాణాలు పండ్ల దుకాణాలు హొటల్లు కిరాణా దుకాణాలు వద్దా రోడ్డుకు అడ్డంగా బైకులు పెట్టిన వాహనాలకు రాకపోకలకు ఇబ్బందిగా మారితే అటువంటి దుకాణదారులపైచట్టపరమైనచర్యలు తీసు కుంటామనిఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

# మంచాలమ్మ దేవస్థానం భూమి విషయంలో ఉద్రిక్తత

– సర్ది చెప్పిన పోలీసులు

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** నారాయణరెడ్డి పల్లెలో వెలసిన మంచాలమ్మ దేవస్థానం భూమి విషయంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. శనివారంకొంతమంది వచ్చి ఈ భూమి తమదేనంటూ కంచ వేయడానికి ప్రయత్నించ డంతో గ్రామస్తులు వచ్చి అడ్డుకున్నారు. ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తడంతో పోలీసులు వచ్చి ఇరువర్గాలకుసర్దిచెప్పి శాంతింప చేసి పంపించారు .కొంతమంది వచ్చి దేవాలయం పక్కన కంచ నాటడానికి ప్రయత్నించడం జరిగింది శుక్రవారం రోజున గ్రామానికి చెందిన మహిళలు అడ్డుకొని పంపించడం జరిగింది. శనివారం రోజున కూడా రెండు వర్గాల మధ్య గొడవ జరగడంతో సకాలంలో పోలీసులు వచ్చి ఇద్దరికీ సర్ది చెప్పి పంపించేశారు.బిజెపి నాయ కుడు శివప్రసాద్ మాట్లాడుతూ మంత్రి దృష్టికి మంచాలమ్మ భూమి విషయంతీసుకెళ్తామన్నారు దేవాలయాల భూముల జోలికి వస్తే సహించేది లేదన్నారు వైసీపీ నాయకుడు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ 300 సంవత్సరాలుగా మంచాలమ్మ ఇక్కడ పూజలు అందుకుంటుందనిఅలాంటి గుడికి సంబంధించిన భూములను కొంతమంది ఆక్రమించుకోవడానికి ప్రయత్నించి కూసాలు నాటడానికి ప్రయత్నించడం విచారించదగ్గ విషయం అన్నారు .



# కారు బైకు ఢీ ఒకరికి గాయాలు



కేసు నమోదు పోలీసుల దర్యాప్తు

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** రాజంపేట చిట్వేలి ప్రధాన రహదారి వద్ద మంగళవారం కారు బైక్ ఢీకొనడంతో ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. శనివారం మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు మిట్టపల్లి క్రాస్ రోడ్ వద్ద అదే గ్రామానికి చెందిన మోటార్ సైకిల్ రైడర్ జడ్జ్ శివయ్య, తన మోటార్ సైకిల్‌లో చిట్వేలు టౌన్ వైపు వస్తుండగా ఎదురుగా చిట్వేలే నుండి రాజంపేట వైపు వెళ్తున్న షిఫ్ట్ కార్ దాని డ్రైవర్ దుర్గా శంకర్, అతివేగంగా అజాగ్రత్తగా నడిపి కారుతో యాక్సిడెంట్ చేయగా మోటార్ సైకిల్ తోలుతున్న శివయ్యకు కుడికాలు పాదం నుజ్జు నుజ్జు అయింది తీవ్ర రక్తం స్రావం కావడంతో



ఆక్సిడెంట్ విషయం తెలిసిన శివయ్య తండ్రి బంధువులు వెంటనే మెరుగైన వైద్యం కొరకు తిరుపతికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న చిట్వేలి ఏ ఎస్ ఐ యంగయ్య, సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# డాక్టర్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అరుదైన శస్త్రచికిత్స

– కాలుదెబ్బతిన్న వ్యక్తికి బాహ్య ఫిక్సేటర్ పరికరం




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని భాస్కర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అరుదైన శస్త్రచికిత్స నిర్వహించారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ తంబళ్ల పల్లె నియోజకవర్గం,కురబలకోట మండలం, అడవిపల్లెకి చెందిన వై.వెంకటరమణారెడ్డి (64) ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడ్డాడని,ఆయన కాలు నుజునుజ్జు అయి ఎముక బయటకు వచ్చిందన్నారు. కుటుంబ సభ్యులు ఆయనను మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం బెంగళూరు,తిరుపతికిగాని తీసుకెళ్లాలని సూచించారు. దీంతో వారు భాస్కర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి వెంకటరమణారెడ్డిని తీసుకొచ్చారన్నారు.దీంతో వెంకటరమణారెడ్డికి ఒక వృత్తాకార బాహ్య ఫిక్సేటర్ పరికరం ఉపయోగించి శస్త్ర చికిత్సను విజయవంతం నిర్వహించామన్నారు.ఈ పరికరాన్ని రోగి శరీరానికి వెలుపల అమరుస్తామని,దెబ్బతిన్న ఎముక స్థిరీకరణకు,సరైన స్థానంలో ఉంచడానికి ఉపయోగపడు తుందన్నారు.ఆపరేషన్ జరిగిన మొదటి రోజే రోగి పాదం కింద పెట్టి నడవడం జరిగిందన్నారు. ఇటువంటి శస్త్ర చికిత్సలు సాధారణంగా బెంగళూరు, చెన్నై వంటి నగరాలలో నిర్వహిస్తారని,ప్రస్తుతం మా ఆసుపత్రి నందు ఇటువంటి ఆపరేషన్లు నిర్వహిస్తామన్నామని ఆయన వెల్లడించారు.కావున ప్రమాదాల్లో గాయపడిన వారు భాస్కర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని సంప్రదించి మెరుగైన వైద్యం పొందాలని సూచించారు.



# ఆగిన బస్సు...దొబ్బిన పోలీసు

నడిరోడ్డుపై గంటసేపు ఆగిన ఆర్టీసీ బస్సు



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** ఎద్దుల బండిని తలపించే విధంగా తయారయింది ఆర్టీసీ బస్సులో విధానం కనీసం పరుగుపందెంలో పెట్టిన ఎద్దుల బండి పరుగు పరుగు అని పరిగెత్తుతుంది. మన రాజంపేట డిపోకు సంబంధించిన ఆర్టీసీ బస్సులు ఎక్కడ ఆగిపోతాయో తెలీదు ఎక్కడ పరుగులు తీస్తాయో తెలియదని ఈ ఘటన చూసిన ప్రయాణికులు మాట్లాడుకునే పరిస్థితి ఏర్పడింది అది ఎక్కడ అనుకుంటున్నారా చిట్వేలి నడిబొడ్డులో పాత బస్టాండ్ వద్ద శనివారం ,ఉదయం సుమారు ఎనిమిది గంటల సమయంలో చిట్వేల్ ,నుండి తిరుపతి,కి వెళ్లే బస్సు పాత బస్టాండ్ అమ్మవారి శాల వద్ద ఆగిపోయింది. ఒక్కగంటసేపుఎవరేకానిఆబస్సునుతోసేందుకురాలేదు. ట్రాఫిక్కు అంతరాయం కలగడంతో ఎట్టకేలకు పోలీసులు రంగ ప్రవేశం చేశారు. బస్సును తోసేందుకు పోలీస్ సిబ్బంది వెళ్ళగా బస్సును తోస్తున్న పోలీసులను చూసి ప్రజలుతలాఒక చేయి వేశా రు. హమ్మయ్య స్టార్ట్ అయింది బస్సు అని ఊపిరి పీల్చుకున్నప్రయాణికులుగంటసేపువేచిఉన్న వారికి ఉపశ మనం లభించింది. ఇలాంటి బస్సులను ఆర్టీసీ బస్టాండ్ లోనే సంబంధిత అధికారులు పరిశీలించి రోడ్డుపైకి పంపిస్తే బాగుంటుందని ప్రయాణికులు అధికారులను కోరారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిసి రైల్వేకోడూరు సమస్యలు తెలిపిన తాతంశెట్టి నాగేంద్ర



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని తాజ్ హొటల్ లో కలిసి రైల్వే కోడూరు ఫారెస్ట్ సమస్యలు ప్రధానంగా మూడింటిని వివరించి వినతి పత్రము ఇవ్వడం జరిగింది.. రైల్వే కోడూరు – వెంకటగిరి రోడ్డు టోల్ గేట్ సెంటర్‌లో ఒక ఫారెస్ట్ కాంప్లెక్స్ నిర్మించి అటవీశాఖకు ఆదాయం చాలా మందికి ఉపాధి కలుగుతుందని అంతేకాకుండా బ్రిటిషు కాలంనుండి ఉన్న ప్రతిష్టాత్మక ఫారెస్ట్ బంగ్లా ఆధునీకరణ లేదా నూతన నిర్మాణము చెప్పడంతో అధ్యక్షులు స్పందించి వెంకటగిరి రోడ్డు గతంలో కూడా నాదృష్టికి తెచ్చావు కదా పరిశీలిస్తాను అని వినతి పత్రాన్ని ఓఎస్‌డికికి అందించారు.

## విలేకరులు కావలెను

19 సంవత్సరాలుగా నిజాన్ని నిర్భయంగా రాస్తూ,అందరి మన్ననలు పొందుతున్న నేటి దిన పత్రిక సూర్య పత్రికలో క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

లక్కిరెడ్డి పల్లి, గాలి వీడు,రామాపురం,గుర్రంకొండ, వాల్మీకిపురం, తంబళ్లపల్లె, పిటిఎం, రామ సముద్రం,ఓబులవారిపల్లి,పెనగలూరు,

నియోజకవర్గంలో ఈ మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

9515583664

# అయ్యప్ప స్వామి భక్తుల కోసం అందుబాటులో కి ప్రత్యేక రైళ్లు ఏర్పాటు

## - రైల్వే డివిజన్ వినియోగదారుల్ల సభ్యులు.. తల్లెం భరత్ కుమార్ రెడ్డి.

శబరిమలై కి వెల్లి శ్రీ అయ్యప్ప స్వామి వారిని దర్శించుకొనుట కొరకు అయ్యప్ప స్వామి భక్తులకు రవాణా సౌకర్యార్థం రైల్వే అధికారులు ప్రత్యేక రైళ్లను, ఏర్పాటు చేసినట్లు గుంతకల్ రైల్వే డివిజన్ వినియోగదారుల సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు తెలియజేస్తూ 1. రైలు నం. 07101/07102 మచిలీపట్నం కొల్లాం మచిలీపట్నం ప్రత్యేకతలు (10 సేవలు):

ఈ ప్రత్యేక రైళ్లు గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేటై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూరు, పాలక్కాడ్, త్రిసూర్, అలువా, ఎర్నాకులం టౌన్, కొట్టాయం, కొట్టాయం, కొట్టాయం, తిరువల్ల స్టేషన్‌లలో ఆగుతాయి.

2. రైలు నెం. 07103/07104 మచిలీపట్నం–కొల్లం మచిలీపట్నం ప్రత్యేకతలు (10 సర్వీసులు):

ఈ ప్రత్యేక రైళ్లు పెడన, గుడ్లవల్లేరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, దొనకొండ, మార్కపూర్ రోడ్డు, గిద్దలూరు, నంద్యాల, బనగానపల్లె, ప్రొద్దుటూరు, యర్రగుంట్ల, కడప, రాజంపేట, కోడూరు, రేణిగుంట, జోంపేట, సాల్‌పాడి, జోంపేట, మార్గమధ్యంలో ఆగుతాయి. పొడనూర్, పాలక్కాడ్, త్రిస్సూర్, అలువా, ఎర్నాకులం టౌన్, కొట్టాయం,



తిరువల్ల, చెంగన్నూర్ మరియు కాయంకుళం స్టేషన్‌లు ఇరువైపులా ఉన్నాయి. గమనిక – రైలు నం. 07104 తిరుగు దిశలో దిగువమెట్ట స్టేషన్‌లో కూడా ఆగుతుంది.

3. రైలు నెం. 07105/07106 నర్సాపూర్ – కొల్లాం – నర్సాపూర్ స్పెషల్ (20 సర్వీసులు):

ఈ ప్రత్యేక రైళ్లు పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పొడనూరు, ఈరోడ్, పాలక్కకుళం, పొదనూరు, పాలకొల్లులో ఆగుతాయి. కొట్టాయం, తిరువళ్ల, చెంగన్నూర్ మరియు కాయంకుళం స్టేషన్‌లు ఇరువైపులా ఉన్నాయి.

4. రైలు నెం. 07107/07108 చర్లపల్లి కొల్లాం – చర్లపల్లి స్పెషల్స్ (20 సర్వీసులు):

ఈ ప్రత్యేక రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడే, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పొడనూరు, ఈరోడ్, తిరుప్పూర్, పొదనూరు, పాలక్కడ్లువున్, పాలక్కడ్లువున్, ఇ. తిరువళ్ల, చెంగన్నూర్ మరియు కాయంకుళం స్టేషన్‌లు ఇరువైపులా ఉన్నాయి అని ఆయన తెలియజేశారు.